నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు కాలనీల్లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందిరానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు శ్రీసాయిభవానీనగర్, సాయిరాంనగర్ కాలనీ, శ్రీనివాస్‌కాలనీ, ఎస్సీబస్తీ, ఆనంద్‌నగర్, బృందావన్ కాలనీ పార్టు-1, ఈస్ట్ బృందావన్ కాలనీ, హనుమాన్‌నగర్, గణేష్‌నగర్, దుర్గానగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి



బోడుప్పల్: అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని అంబేడ్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మైసయ్య అన్నారు. ఆదివారం బోడుప్పల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి 336వ జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, నాయకులు రాపోలు శ్రీరాములు, రామస్వామి, యాకయ్య, జ్ఞానేశ్వర్, యేసురాజు, చిన్న దుర్గయ్య, చిల్ల అంజయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శన



ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: మినీ శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆదివారం గౌతమి శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

వ్యక్తి అదృశ్యం



దుర్గా ప్రసాద్

కుషాయిగూడ: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. సాయిపురికాలనీ, సైనిక్‌పురిలో నివాసం ఉండే రేణుకుంట దుర్గాప్రసాద్ కాచిగూడలో 'ఆర్టీ ప్రో ఈవెంట్స్' పేరుతో ఈవెంట్ నిర్వాహకుడిగా పనిచేస్తున్నాడు. ఈనెల 25న షాపునకు వెళ్తున్నానని, ఇంట్లో చెప్పి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు సెల్‌ఫోన్ ట్రాక్ చేయగా.. హైటెక్ సిటీ దుర్గం చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించి అక్కడకు వెళ్లి చూడగా కనిపించలేదు. తెలిసిన చోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడి సోదరుడు సాయినరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కుషాయిగూడ: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటుగా శారీర ధారుడ్యానికి దోహదపడుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లిలో ఏర్పాటు చేసిన కేకేఆర్ బాక్స్ క్రికెట్‌ను మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యం క్రీడలు, వ్యాయామం, యోగసాధన తప్పనిసరి అన్నారు. మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా శారీరక శ్రమ లేకపోతే రోగాల భారిన పడే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని నిత్యం ఏదో ఒక వ్యాయామం చేయడం అలవర్చుకోవాలన్నారు. నిర్వాహకుడు కర్నెర్ల రాజు, రాణి, స్థానిక నేతలు పాండాల శివకుమార్‌గౌడ్, నేమూరి మహేష్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాక్స్ క్రికెట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

కూరగాయాల మార్కెట్‌లో బోనాలు..

కుషాయిగూడ: కుషాయిగూడ హోల్‌సేల్ కూరగాయాల మార్కెట్‌లో బోనాలు ఘనంగా జరిగాయి. ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్‌ఎస్ నేతలు పాండాల శివకుమార్‌గౌడ్, నేమూరి మహేష్‌గౌడ్, మార్కెట్ ప్రతినిధులు సాయిబాబాయాదవ్, దేవేందర్‌గౌడ్, అశోక్‌గౌడ్, బాబుగౌడ్, అవినాష్‌గౌడ్, సారాకృష్ణ, భీమ్‌రాజ్, అశోక్‌చారి, గణేష్, వరదరాజ్, అంజి తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే

మంత్రిని కలిసిన దళిత జన సమితి

మల్లాపూర్: తెలంగాణ ఉద్యమం నాటి నుంచి ప్రజా ఉద్యమాలు చేస్తూ.. వారి సమస్యలపై పోరాటాలు చేస్తున్న తమను గుర్తించి న్యాయం చేయాలని ఆదివారం దళిత జన సమితి ప్రతినిధులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజా ఉద్యమాల్లో ఎన్నో ఇబ్బందులు పడుతూ.. సొంత గూడు లేని దుస్థితిలో ఉన్నామని మంత్రికి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటుగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, తమ సొంతింటి కలను సాకారం చేయాలని విజ్ఞప్తి చేశారు. దళిత జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపత్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్, రాష్ట్ర కార్యదర్శి గంగాధర్, ఎదునూరి సంపత్, సయ్యద్ మాజిద్, కుమార్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్‌కు దారి

ఉప్పల్: అత్యవసర స్థితిలో పేషెంట్‌తో ఉన్న అంబులెన్స్ బోడుప్పల్ నుంచి వస్తూ.. ఉప్పల్ నల్ల చెరువు కట్టపై ట్రాఫిక్‌లో చిక్కుకుంది. చాలాసేపు వేచి ఉన్నా.. వెళ్లేందుకు దారిలేకపోవడంతో అంబులెన్స్ వెనకాలే ఉన్న రాగిడి లక్ష్మారెడ్డి వెంటనే తన కారులోంచి దిగి అనుచరుల సాయంతో ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు. ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. బాధ్యతను గుర్తుంచుకున్న రాగిడిపై ప్రశంసలజల్లు కురిపించారు.



ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కుషాయిగూడ: భాగ్యనగర్ గ్రీన్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జై జవాన్ కాలనీలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేత రామానుజం, కుషాయిగూడ సబ్ ఇన్‌స్పెక్టర్ నిర్మల వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరై పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్‌తరాలను దృష్టిలో ఉంచుకుని సామాజిక స్పృహతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. క్లబ్ అధ్యక్షుడు వడ్లోజు జ్యోతిర్మయచారి, మహంకాళి నర్సింహ్మాచారి, విష్ణుసాయిప్రసాద్, యాదగిరి, నారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎస్సై వెంకన్న తదితరులు

బీసీ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కేశవనాథం



జాజుల శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న దృశ్యం

మేడిపల్లి: తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మేముల కేశవనాథంగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా ఆదివారం జరిగిన సమావేశంలో నియామకపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీల హక్కులు, 'మేమెంతో మాకంత వాటా' అంటూ.. వచ్చే ఎన్నికల లోగా 42 శాతం బీసీల వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలోని బీసీ కులాలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి బీసీల ఆత్మగౌరవ ఉద్యమ పోరాటాన్ని ముందుండి నడిపిస్తానన్నారు. అనంతరం పలువురు రాష్ట్ర బీసీ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. రాష్ట్ర బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్‌చారి, తెలంగాణ బీసీ మహిళా అధ్యక్షురాలు మునిమంజరి, భైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, తాటికొండ విక్రమ్‌గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ బీసీ అధ్యక్షురాలు శ్యామల, నాయకురాలు ఎరుకల శారదగౌడ్, మునిచెర్ల లావణ్య, జిల్లా, మండల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సూర్యంకు డాక్టరేట్



హబ్సిగూడ: నీరడి సూర్యంకు ఓయూ కెమిస్ట్రీ విభాగం నుంచి డాక్టరేట్ లభించింది. ఆదివారం కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులు కొత్త లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో సింథసిస్, క్యారెక్టరైజేషన్ ఆప్టికల్ మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఫోటో క్యాటలిటిక్ అండ్ బయోలాజిక్ యాక్టివిటీ ఆఫ్ మాంగనీస్, ఎటర్బియం, యట్రియం, నియోడైమియం అండ్ డిస్ప్రోసియమ్ డోప్డ్ కోబాల్ట్ నానోఫెర్రైట్స్ అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు చెప్పారు.

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

ఉప్పల్: ఉప్పల్ చర్చెస్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఉప్పల్‌లోని హోరేబు ప్రేయర్ హౌజ్‌లో చర్చిలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డా.అశోక్ రాటీ, ప్రధాన కార్యదర్శిగా తేజోమయ, ఉపాధ్యక్షులుగా అగ్రిప్పరాజు, కార్యదర్శిగా దండు రాజు, కోశాధికారిగా భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాయప్పలను ఎన్నుకున్నారు. కార్యవర్గసభ్యులను బిషప్ కె.సుధాకర్, జాన్‌బాబు, ప్రభుచరణ్‌ల సమక్షంలో ఎన్నుకున్నారు.

సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణం

మల్లాపూర్: డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో సంక్షేమ సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకుడు నెమలి అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. అన్ని కాలనీల్లో సంక్షేమ సంఘ భవనాల నిర్మాణానికి తోడ్పాటును అందిస్తానన్నారు. కాలనీ అధ్యక్షుడు కొత్త మల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రంగారెడ్డి, సంయుక్త కార్యదర్శి సురేష్, శేఖర్, వెంకట్‌రెడ్డి, హనుమంతు, శ్రీనివాస్, మాధవ్, అనిల్, హరి, సంపత్ తదితరులున్నారు.

నేడు రహదారి పనులు ప్రారంభం

మౌలాలి : ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మారుతీనగర్ ప్రధాన రహదారి నిర్మాణ పనులు సోమవారం ప్రారంభంకానున్నట్లు మౌలాలి కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్ అన్నారు. గుంతలు పడి అధ్వాన్నంగా మారిన మారుతీనగర్ ప్రధాన రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆందోళన, ధర్నాలు చేసినట్లు ఆమె వివరించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పలుమార్లు జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి నిధులు కేటాయించినట్లు స్పష్టం చేశారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

'మన్ కీ బాత్'లో మహిళా ప్రతినిధులు

మౌలాలి: ప్రధాని నరేంద్రమోదీ నిర్వహిస్తున్న 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని పలువురు బీజేపీ మహిళా ప్రతినిధులు వీక్షించారు. మౌలాలి డివిజన్ మధురానగర్‌లోని సామవేదం షన్ముఖ శర్మ ఋషిపీఠంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి మన్ కీ బాత్ వీక్షణ ఏర్పాట్లను చేపట్టారు. ప్రధాని మనసులోని మాట కార్యక్రమాన్ని ఆలకిస్తే దేశంలో జరుగుతున్న అభివృద్ధి, ఆధ్యాత్మిక, సామాజిక స్థితిగతులపై పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, కార్పొరేటర్ మీన, మోర్చా రాష్ట్ర లీగల్‌సెల్ కో- కన్వీనర్ ప్రసన్న, నాయకులు ఆకెళ్ల శర్మ, ఎస్వీఎస్ శర్మ, సాయి తదితరులు హాజరయ్యారు.

స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

కాప్రా: ప్రజా సమస్యలపై కాప్రా డివిజన్ బీసీసెల్ మాజీ అధ్యక్షుడు కొండల్‌గౌడ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. బీఆర్‌ఎస్ నేతలు ఎంకే. బద్రోద్దీన్, రేగళ్ల సతీష్‌రెడ్డి, మహేష్, వంజరి ప్రవీణ్, కొప్పుల కుమార్, నవీన్‌గౌడ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల సహకారంతో ముందుకెళ్లడం జరుగుతుందని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్‌లు అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని టీపీఎస్ కృష్ణానగర్, హెవెన్‌డౌన్ కాలనీ అసోసియేషన్స్ పిలుపు మేరకు కాలనీల్లో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మున్సిపల్ నుంచి నిధులు మంజూరయ్యేలా చర్యలు చేపడతామన్నారు. కిరణ్‌జ్యోతిప్రవీణ్, పర్వత్‌రెడ్డి, చీర శేఖర్, టీపీఎస్ కాలనీ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, హెవెన్‌డౌన్ కాలనీ అధ్యక్షులు బండారి రమేష్, ఈరయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



టీపీఎస్ కాలనీలో పర్యటిస్తున్న కాంగ్రెస్ నేతలు



ఘటాల ఊరేగింపులో వజ్రేష్‌యాదవ్



బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

బోనం.. వైభవం !

ఘనంగా శ్రావణ బోనాలు ● ప్రత్యేక పూజలు చేసిన ప్రజా ప్రతినిధులు



చిలుకానగర్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత

ఉప్పల్: శ్రావణమాస బోనాల ఉత్సవాలను స్థానికులు వేడుకగా జరుపుకున్నారు. బస్తీలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉప్పల్, రామంతాపూర్, చిలుకానగర్, తదితర ప్రాంతాల్లోని పూరాతన ఆలయాలు సైతం విద్యుత్ దీపాలతో వెలుగుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచే అమ్మవారికి బోనం సమర్పించేందుకు భక్తులు బారులు తీరారు. డప్పు, వాయిద్యాలు, సన్నాయి డోల్, శివసత్తుల విన్యాసాలతో ముందుకుసాగి అమ్మవారికి బోనం సమర్పించారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో అన్ని ఆలయాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

బోడుప్పల్: చెంగిచర్లలో బోనాలు వైభవంగా నిర్వహించారు. పోచమ్మ, కొండ పోచమ్మ, కట్ట మైసమ్మ, ఈదమ్మ, బంగారు మైసమ్మ, ఏడుగుడులు, గడిమైసమ్మ , కట్ట మైసమ్మ అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి

◆ చెంగిచర్ల ఆర్టీసీ కాలనీలోని మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. బాల్‌రెడ్డి, సురేందర్ రావు, విజయ్‌కుమార్, రమేష్, సత్యనారాయణ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ఘటాల ఊరేగింపు..

బోడుప్పల్: బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవరకొండ వీరాచారి ఆధ్వర్యంలో ఘటాల ఊరేగింపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నేతలు బొమ్మక్ కల్యాణ్‌కుమార్, జడిగె మహేందర్‌యాదవ్, జంగారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్: గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని హిల్‌టాప్ కాలనీలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాము, మల్కాజిగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తదితరులు వేరువేరుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊగిపోయారు.



బోనాల వేడుకల్లో కార్పొరేటర్ సునీత



బోనాలతో మహిళలు

కలెక్షన్లపై ప్రత్యేక నజర్ !

- కొత్త రూట్లలో బస్సులు నడుపుతున్న ఆర్టీసీ
- కొత్త ఆలోచనలతో సంస్థ ప్రయోగాలు
- సత్ఫలితాలు ఇస్తుండటంతో ముందుకు

మేడ్చల్: ఆర్టీసీకి మహలక్ష్మి పథకంతో కలెక్షన్లు తగ్గడంతో సంస్థ యాజమాన్యం కలెక్షన్ల పెంపునకు అనేక కొత్త మార్గాలు, ఆలోచనలు చేస్తుండంతో సంస్థ ప్రయోగాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రధానంగా ఆర్టీసీ స్థానిక డిపో నుంచి ప్రఖ్యాత ఆలయాలకు నూతన రూట్లను రూపొందిస్తూ.. సెలవు రోజుల్లో ప్రత్యేకబస్సులు నడిపిస్తుండటంతో ప్రజల అవసరాలు తీరుతున్నాయి.



ప్రత్యేక బస్సుల వద్ద..

ప్రత్యేక ప్యాకేజీల్లో బస్సులు..

కలెక్షన్ల వేటలో ఆర్టీసీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. గతంలో ఆర్టీసీ బస్సును తీసుకోవాలంటే ముందుగా బక్ చేసుకుని డబ్బులు చెల్లించాల్సి వచ్చేది. పెళ్లిళ్లకు, తీర్థయాత్రలకు వెళ్లే వారు బృందాలుగా ఏర్పడి ఒకరు భాధ్యత తీసుకుని బస్సును బుక్ చేసుకునే వారు. రేట్లు ప్రైవేటు కంటే అధికంగా ఉండటంతో పెద్దగా ఆదరణ స్పెషల్ బస్సులకు కురవైంది. దీంతో అధికారులు నూతన ఆలోచనలు చేసి పరిస్థితులకు తగినట్లుగా రూట్లను తయారు చేస్తూ.. బస్సును ఎక్కడకైనా నడిపిస్తున్నారు. ప్రాంతాల పరిమితి లేకుండా ఎక్కడికైనా బస్సులు నడిపిస్తూ కలెక్షన్లను తెచ్చుకునే పనిలో పడ్డారు.

మేడ్చల్ టు స్వర్ణగిరి..

మేడ్చల్ నుండి భువనగిరిలో ఉన్న స్వర్ణగిరి రూట్ తయారు చేసి ప్రతి అదివారం ప్రత్యేక బస్సును నడిపిస్తున్నారు. మేడ్చల్ శివార్లలో ఉన్న బండమైలారం దక్షిణ బద్రీనాథ్, కీసర సమీపంలో ఉన్న చీర్యాల లక్ష్మీ నృసింహస్వామి ఆలయం, వర్గల్ సరస్వతి ఆలయం , కొమరవెల్లి మల్లన్న ఆలయం, భువనగిరి స్వర్ణగిరి ఆలయాలను కలుపుతూ బస్సులు నడుపుతున్నారు. ఇందులో ప్రయాణం కోసం పెద్దలకు రూ.600, పిల్లలకు రూ.300 టికెట్ ధర నిర్ణయించారు



వర్గల్ సరస్వతి ఆలయం వద్ద ఉపాధ్యాయులతో విద్యార్థినులు

మేడ్చల్, కాళేశ్వరం, వరంగల్..

మేడ్చల్, కాళేశ్వరం, రామప్పగుడి, వరంగల్ భద్రకాళి, వేయిస్తంభాల గుడి తదితర ఆలయాలను కలిపి ఓ రూట్ తయారు చేసి అధికంగా బుకింగ్‌లు ఉంటే స్పెషల్ బస్సులు నడిపిస్తున్నారు. ఇందులో ప్రయాణానికి పెద్దలకు రూ.1200, పిల్లలకు రూ.600 టికెట్ ధర నిర్ణయించారు.

పిల్లలకు ఉపయోగకరం..

టికెట్ ధర ప్రత్యేక బస్సులో నిర్ణయించడంతో పాఠశాలలకు ఈ టూర్ ప్యాకేజీలు ఉపయోగపడుతున్నాయి. స్కూల్ బస్సులు లేని యాజమాన్యాలు విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతున్నాయి. మేడ్చల్ ఆర్టీసీ అధికారులు ఓ రూట్ తయారు చేసి బస్సులను నడుపుతూ.. దైవ దర్శనాలు చేయించడంతో బస్సులను అందుబాటులో ఉంచుతూ.. వచ్చే కలెక్షన్‌తో సంస్థకు ఆదాయం తీసుకొస్తున్నారు.